03-09-2018

# పత్రికా ప్రకటన

హైదరాబాద్ చుట్టూ నిర్మించ తలబెట్టిన రీజినల్ రింగ్ రోడ్ (RRR) అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించాలని గౌ॥ ముఖ్యమంత్రి వర్యులు ఆదేశించిన విషయం విదితమే. గౌ॥ ముఖ్యమంత్రి గారు, రోడ్లు మరియు భవనాల శాఖా మత్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారి ఆధ్వర్యంలో ఒక కమిటీ మలేషియా వెళ్ళి, అక్కడ "**మలెసియా – కౌలాలంపూర్ ఎక్స్-ప్రెస్ వే**" ని సందర్శించి, ఆప్రమాణాలతోనే "**రీజనల్ రింగ్ రోడ్**" ని నిర్మించాలని ఆదేశించారు.

అందులోనే భాగంగా మలేషియాకు చెందిన "**కన్స్ట్రక్షన్ ఇండస్ట్రి డెవలప్మెంట్ బోర్డు**" (CIBD) ప్రతినిదులు శ్రీ పంకజ్ అగర్వాల్ మరియు శ్రీ లలిత్ అరోరా రోడ్లు మరియు భవనాల శాఖా మత్యులు **శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావు** గారిని వారి క్యాంప్ కార్యాలయంలో ఈ రోజు ఉదయం మర్యాదక పూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యయన కమిటీ సందర్శనకు సంబందించిన వివరాలపై చర్చించారు. ఈ సమావేశంలో రోడ్లు మరియు భవనాల ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీ సునిల్ శర్మా గారు ఎన్హెచ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ శ్రీ గణపతి రెడ్డి గారు పాల్గొన్నారు.